ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 9
సంచిక : 10
పేజీలు : 3

శనివారం, జూలై 26, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## అప్రమత్తంగా ఉండాలి..

### -జిల్లా -కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ



**టీ మీడియా,జులై25,నేలకొండపల్లి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ హెూమియో వైద్యశాల, తెలంగాణ వైద్య ప్రధాన పరిషత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, యునాని వైద్యశాలను తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు,

మిగతా 3లో



## సీఐ బొడ్డు అశోక్ కు డిఎస్పీగా ప్రమోషన్

**టి మీడియా, జూలై 25,దుమ్ముగూడెం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం సీఐగా విధులు నిర్వహిస్తున్న బొడ్డు అశోక్ నీతి, నిజాయితీ, నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహించినందుకు గాను తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు అతనికి డీఎస్పీగా ప్రమోషన్ కల్పించడం జరిగింది.ఇది నిజంగా హర్షనీయమని పలువురు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ జిల్లా అధికారులు ఇప్పటికే ఎన్నో ప్రశంస పత్రాలు అందుకొంటున్నారు. అలాగే భవిష్యత్తులో బొడ్డు అశోక్ కూడా ఉద్యోగరీత్యా ఉన్నత అధికారాల నుండి ప్రశంసా పత్రాలు పొందాలని పలువురు ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.

# ఎంసెట్‌లో టాప్ ర్యాంకర్

## బెట్టింగ్ వలలో చిక్కుకొని బలైపోయాడు

**టి మీడియా, జూలై 25,గార్ల :**
బెట్టింగ్ యాప్‌లకు యువత బలైపోతుంది. అప్పనంగా డబ్బు సంపాదించొచ్చనే యావలో ఉన్న సొమ్ములు పోగొట్టుకుంటున్నారు. అదీ చాలక అందినకాడికి అప్పులు చేసి బెట్టింగ్ యాప్‌లలో పెట్టి దిక్కుతోచని స్థితికి చేరుతున్నారు. ఉన్న డబ్బులు పోయి చేసిన అప్పులు తీర్చలేక అటు కుటుంబానికి చెప్పుకోలేక, ఇటు వాటిని తీర్చే దారి లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అయినవారికి తీరని శోకాన్ని మిగుల్చుతున్నారు. బెట్టింగ్ వ్యసనానికి ఇటీవల మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి ఇలాగే మృతి చెందాడు.పేరు తరుణ్. స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పుల్లూరు పరిధి సూర్య తండా. తల్లిదండ్రులు మంజుల, అజ్మీర మీర్య. సోదరుడు ఉదయ్ కిరణ్. అజ్మీర మీర్యకు గుంట భూమి కూడా లేకపోవడంతో వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఉదయ్ ఇంటర్‌తోనే చదువు ఆపేసి, ఓ దుకాణంలో పని చేస్తూ సోదరుడి చదువుకు చేదోడుగా నిలిచాడు. తరుణ్ ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించి, నర్సాపూర్ లోని ఓ కాలేజ్‌లో కంప్యూటర్ సైన్స్‌లో సీటు పొందాడు. ప్రస్తుతం రెండో సంవత్సరం చదువుతున్నాడు.ఈక్రమంలో బెట్టింగ్ వ్యసనం తరుణ్‌ని ఆవహించింది . ఉన్న డబ్బులతో గేమ్స్? ఆడటం మొదలు పెట్టాడు. అయితే ఇటీవల డబ్బులు అవసరమున్నాయని తండ్రిని అడగడంతో ఓ రూ.40వేలు అప్పు చేసి మరీ పంపించాడు. వాటిని బెట్టింగ్ యాప్‌లో పెట్టి నష్టపోయాడు. స్నేహితుల వద్ద రూ.30 వేల వరకు అప్పు చేశాడు. అవన్నీ పోవడంతో విషయం ఇంట్లో చెప్పలేక, అప్పు తీర్చలేక తరుణ్ మనస్తాపానికి గురయ్యాడు. ఏం చేయాలో పాలుపోక ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.కష్టపడి తరుణ్‌కి సెల్‌ఫోన్ కొనిచ్చామని అదే అతన్ని పాడు చేస్తుందనుకోలేదని తరుణ్ తండ్రి మీర్యా విలపించాడు. పిల్లలు అడ్డమైన బెట్టింగ్ జోలికి వెళ్లకుండా బుద్ధిగా చదువుకోవాలని తల్లిదండ్రులకు పుత్రశోకం మిగల్చొద్దని కోరాడు. చేతికి అందివచ్చిన కుమారుడు ఉద్యోగం చేస్తాడనుకుంటే చేజారిపోయాడే అంటూ ఆ తండ్రి చేసే రోదనలు అందర్నీ



కంటతడి పెట్టించాయి.బెట్టింగ్? యాప్స్?, ఆన్?లైన్? గేమ్స్?కు దయచేసి ఆడకండి. అదే వ్యసనంగా మారి మీ బంగారు భవిష్యత్తు పాడుచేసుకోవద్దని యువతకు రిక్వెస్ట్ చేస్తున్నాం. మీకు ఏ రకంగా సాయం కావాలన్నా పోలీసులు ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాం. ఎవరైనా ఇబ్బంది పెడుతున్నా, జీవితం మీద విరక్తి పుట్టి చావాలి అన్న నిర్ణయానికి వచ్చినప్పుడు లాస్ట్? కాల్ పోలీసులకు చెయ్యండి. పోలీసులు ఉన్నదే మీ కోసం. మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాం." – నరేందర్? గౌడ్, తూప్రాన్ డీఎస్పీసెల్?ఫోన్ మితంగా వాడితే మంచి సమాచారాన్ని రాబట్టవచ్చు. అమితంగా వాడితే ఇలా ప్రాణాల మీదకు వస్తుందని రోజు చూస్తున్న

మిగతా 2లో




### ప్రజా సంక్షేమమే

## ప్రభుత్వ లక్ష్యం

**టి మీడియా, జూలై 25,పినపాక ప్రతినిధి:**
ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం అశ్వాపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 216 మందికి రేషన్ కార్డులు,25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను,16 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల సమాజంలోని బలహీన వర్గాల ప్రజల అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యారని, తద్వారా వారు ఆర్థికంగా ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ఇప్పటికే రేషన్ కార్డుల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు.

## అంగన్వాడీ సెంటర్ల బలోపేతానికి -కేంద్రం ఏం చర్యలు చేపడుతోంది..?

### -లోక్ సభలో కోరిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**టి మీడియా, జూలై 25,ఢిల్లీ:** అంగన్ వాడీ సెంటర్ల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ఏం చర్యలు చేపడుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. కనీసం 80 శాతం ఆ తర్వాత 20 శాతం లోపు పనిదినాలు నిర్వర్తించిన కేంద్రాలు, అలాగే.. అప్ గ్రేడ్ పురోగతి, నిధుల వివరాలు తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.పోషణ్ ట్రాకర్ డేటా ప్రకారం..2024 నుంచి ఈ ఏడాది జూన్ నాటికి కనీసం 80 శాతం పని దినాలు నిర్వర్తించిన సెంటర్లు దేశవ్యాప్తంగా.. 11,88,217 ఉండగా ఇందులో తెలంగాణవి 32,551 ఉన్నాయని, 20 శాతం లోపు తెరిచిన సెంటర్లు దేశవ్యాప్తంగా 29,830 ఉండగా.. తెలంగాణవి 386 కలవని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. మొత్తం 12,71,520 సెంటర్లకు తాగునీటి సౌకర్యం కలదని, మరుగు దొడ్డి సౌకర్యం ఉన్న కేంద్రాలు 10,60,429, వంట షెడ్డు కలిగినవి 9,32,777 సెంటర్లు ఉన్నాయని పేర్కొన్నారు.ఇక అప్ గ్రేడ్ కు సంబంధించి..2లక్షల సెంటర్లు ఎంపికయ్యాయని, ఇందులో తెలంగాణకు సంబంధించి 5,008 ఉన్నాయని, కేంద్రం రూ.30 కోట్లు కేటాయించగా... రూ. 2.7 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

## చిన్నారిపై లైంగిక దాడి..

### -కామాంధుడికి కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష..

**టీ మీడియా,జులై25,కూసుమంచి**
:దేశంలో ఎన్ని కఠిన చట్టాలు వచ్చినా మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదు. నిత్యం ఏదో ఓ చోట మహిళలు, ఆడపిల్లలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. నిర్భయ, పోక్సో వంటి చట్టాలను సైతం కామాంధులు లెక్క చేయడం లేదు. అత్యాచారం చేస్తే ఉరిశిక్ష పడుతుందనే భయం ఉంటేనే ఇవి ఆగేలా కనిపిస్తున్నాయి. రెండేళ్ల క్రితం ఖమ్మం జిల్లాలో అలాంటి ఘటనే జరిగింది. అభం శుభం తెలియని చిన్నారిపై కామాంధుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. పోలీసులు అరెస్ట్ చేసి నిందితుకి కఠిన శిక్ష పడేలా చేశారు. వాదనల తర్వాత న్యాయస్థానం అతడికి 20ఏళ్ల జైలు శిక్ష విధించింది. కోర్టు తీర్పుపై బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. అతడికి 20 ఏళ్లు కాదు జీవితాంతం జైల్లోనే ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు.ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం ధర్మాతండాలో నాలుగేళ్ళ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏండ్ల జైలుశిక్ష, 2 లక్షల జరిమానా విధిస్తూ ఖమ్మం జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి ఉమాదేవి తీర్పు ఇచ్చారు. ధర్మా తండాకు చెందిన బానోతు రాములు అనే వ్యక్తి 2023 ఆగస్టులో ఇంటి బయట ఆడుకుంటున్న నాలుగేండ్ల బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక

మిగతా 3లో

### రేషన్ కార్డుల ప్రొసీడింగ్స్

## సీపీఐ, కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం

**టీ మీడియా,జులై25,కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన రేషన్ కార్డుల ప్రొసీడింగ్స్ కార్యక్రమంలో సీపీఐ, , కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పాటిల్, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లబ్ధిదారులకు రేషన్ కార్డు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్లు వేదిక పైకి రాగా ఎమ్మెల్యే కలుగజేసుకుని ఇది ప్రభుత్వ అధికారిక కార్యక్రమం దిగి వెళ్లండని సూచించారు. కార్యక్రమం అనంతరం మాజీ కౌన్సిలర్ వై.శ్రీనివాస్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేస్తున్న



మిగతా 3లో



## ఎమ్మెల్యే రాందాస్ జన్మదిన వేడుకలు.

**టీ మీడియా,జులై 25,కొణిజర్ల:**
కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరు రంజిత్ ఆధ్వర్యంలో పెద్దగోపతి గ్రామపంచాయతీ లో అంగన్వాడి కేంద్రాలలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకి సుమారు 100 పలకలను పంపిణీ చేసినారు . అనంతరం ఊటుకూరి రంజిత్ మాట్లాడుతూ రాందాస్ నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ సమస్య ఉంది తన దగ్గరికి తీసుకువెళ్తే పరిష్కరించడానికి కావలసిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాందాస్ నాయక్ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దగోపతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డ బాబు, పెద్దగోపతి గ్రామ సెక్రెటరీ రవీందర్ , అంగనవాడి టీచర్స్ పార్వతి, గిరిజమ్మ , మంగమ్మ, మిధును కుమార్ , నరిసి శ్యామ్ జీవన్ , గోపి, సైదారావు ,తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా డ్రైనేజీలు పూడిక తీత పనులు

**టీ మీడియా, జులై 25 ,పాలేరు ప్రతినిధి:**



కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని ఎస్సీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో ఏళ్ళ తరబడి పూడిపోయి ఉన్న కచ్చ డ్రైనేజీలను శుభ్రం చేశారు గత పదేళ్ళుగా పూడిక తీయకపోవడంతో అవి పూడిపోయి వరద నీరు ఇండ్లలోకి వచ్చి, చిన్న పాటి వర్షానికి జలమయమవుతున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు రావడంతో కాలనీ ఇండ్లలోకి వెళ్ళడంతో ఇళ్ళు జలమయమైయ్యాయి. దీంతో స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో డ్రైనేజీలను పూడిక తీయించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణం చేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. కాగా నాయకులు స్పందించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి ఈ విషయాన్ని, కాలనీ పరిస్థితిని వివరించి సీసీ, డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, గోపి లక్ష్మయ్య, బెజవాడ శ్రీకాంత్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఎంపెట్‌లో

ఘటనలు రుజువు చేస్తూనే ఉన్నాయి. మంచి ర్యాంకులు సాధించి జీవితంలో ఉన్నతంగా నిలిచి తమతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తారనుకుంటే, ఇలా అర్ధంతరంగా తనువు చాలించి శోకాన్ని మిగులుస్తున్నారు. బెట్టింగ్‌లకు దూరంగా ఉండండి. బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోండి.

## 28న కలెక్టరేట్ ఎదుట ధర్నా

**-పోలె సత్యనారాయణ**

**టీ మీడియా,జులై25,మునుగోడు:**
మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు, వేతనాల కోసం ఈ నెల 28న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి పోలె సత్యనారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు సకాలంలో బిల్లులు, వేతనాలు రాక ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టలేక, కుటుంబాలు గడపలేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు మండలం కొంపెల్లి గ్రామంలో తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లులు, వేతనాలు చెల్లించాలని, వంటకు అవసరమైన గ్యాస్ ను పూర్తిగా ప్రభుత్వమే ఉచితంగా ప్రతి పాఠశాలకు అందించాలని, కొత్త మెనుకి అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కార్మికులకు రూ.10 వేల వేతనం అమలు చేయాలన్నారు. ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు నీరుడు రాజ్యలక్ష్మి, జిల్లా నాయకులు గంగుల దమయంతి, రెడ్డిమల్ల అలివేలు, సిరిగమల్ల మల్లమ్మ, పెరుమళ్ల ప్రమీల పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఎమ్మెల్యే



### ఘనంగా రాందాస్‌నాయక్ జన్మదిన వేడుకలు

**టీ మీడియా,జులై25, సింగరేణి (కారేపల్లి):**
వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అలాగే ఈరోజు ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కారేపల్లి మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలు పలు కార్యక్రమాలను నిర్వహించారు. కారేపల్లి సంత అవరణం, అప్పయ్యగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల భీళ్యాతండ గ్రామంలో దుగ్గినేని చంద్రశేఖర్ నూతనంగా ప్రారంభించిన వెంచర్ లో గ్రామపంచాయితీకి సంబంధించిన గ్రీన్ బెల్ట్ నందు వైరా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అంతరం కారేపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను జరిపారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేయగా నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గేటురేలకాయలపల్లిలో మాజీ సర్పంచ్ బానోత్ సక్రాం ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ పుట్టిన రోజు వేడుకను జరిపారు. ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి గ్రామస్తులకు స్వీట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సర్ల రోశయ్య, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమూర్తి, తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీర్రప్రతాప్, బానోత్ దేవ్లానాయక్, డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, సురేందర్ మనియార్,గుగులోత్ భీముడు, వాంకుడోత్ గాంధీ, ఆలోత్ ఈశ్వరినందరాజ్, పెద్దబోయిన ఉమాశంకర్, అజ్మీర ఈర్యా, మహమ్మద్ యాకూబ్ అలీ, పొలగాని శ్రీనివాస్, వాంకుడోత్ గోపాల్, మాలోత్ బావుసింగ్, ఆదెర్ల రాములు, కడియాల సుధాకర్,తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక లారీలు నడవద్దని ధర్నా

**-సి ఐ అశోక్ హామీ మేరకు ఆందోళన విరమింపు.**

**టీ మీడియా, జులై 26,దుమ్ముగూడెం:**
దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం వద్ద ఉన్న కల్వర్టు రోడ్డుపై అధిక లోడుతో ఇసుక లారీలు ప్రతి రోజు 100 నుంచి 200 వరకు తిరుగుతున్నాయి. వీటి అధిక లోడు ప్రభావం వల్ల అక్కడ ఉన్న రోడ్డు, చిత్తడి చిత్తడిగా అయిపోయి బాగా డామేజ్ అయింది.ఈ లారీలు తిరగడం వల్ల కనీసం ఆంబులెన్స్ రావడానికి కూడా మార్గం సరిగ్గా లేకుండా పోయింది.ఈ సమస్య పరిష్కారం కోసం తూరుబాక కల్వర్టు వద్ద ధర్నా చేయడం జరిగింది. కార్యక్రమంలో రావులపల్లి పృధ్వి, నిమ్మగడ్డ శ్రీనివాస్, చంచల కృష్ణ, తణుకు సాగర్, సాగర్,వెంకటేశ్వరరావు, తూరుబాక సర్పంచ్ భూక్య చందు, బానోతు నగేష్,జక్కుల శరత్ ,మోతుకూరి సాయిబాబు, మోతుకూరి వినోద్, గుమ్మడి అనిల్ మరియు తూరుబాక యువకులు పాల్గొన్నారు.




## ఎన్ఎస్పి కాలువపై గోతికి మోక్షం లేదా...?

**టీ మీడియా ,జులై 25 ,కొణిజర్ల**
మండల పరిధిలోని తనికెళ్ల గ్రామ శివారులో నుంచి వెళ్తున్న ఎన్ఎస్పి కాలువ. కట్ట కాటమయ్య గుడి సమీపంలో కాలువకు రెండు వైపులా గత కొంతకాలంగా దెబ్బతిని పెద్ద గోతి ఏర్పడి కాలువ కట్ట తెగే పరిస్థితి ఉంది. ఈ కాలువకు ఇరువైపులా వందల ఎకరాలు సాగు చేసుకుంటున్నారు. దీనికి అతి కొద్ది దూరంలోనే ఏనుకూరు, బోనకల్ వైపు వెళ్ళేందుకు గేట్లు ఏర్పాటు చేశారు. వీటిని పర్యవేక్షించేందుకు ఈ దెబ్బతిన్న కాలు పైనుంచి నిత్యం వర్క్ ఇన్స్పెక్టర్లు వెళ్తూ ఉంటారు. అయినా కూడా చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో రైతులు కాలువ కట్టుకు ఏదో ఒకటి జరిగితే కానీ అధికారులు పట్టించుకోరా అని ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఇప్పుడు రానున్న కాలంలో సాగర్ కాలువకు నీళ్లు విడుదల చేస్తే కాలువకు గండి పడే ప్రమాదం ఉందని రైతులు సూచిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు



## అప్రమత్తంగా ఉండాలి

**టీ మీడియా, జులై 25 ,పాలేరు ప్రతినిధి :**
తిరుమలాయపాలెం మండల మరియు ఎర్రగడ్డ గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శి ఎర్రగడ్డ గ్రామశాఖ అధ్యక్షుడు పోలేపొంగు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారడం వల్ల రాష్ట్రంలో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది పొలం పనులకు వెళ్లే వ్యవసాయ కూలీలు వర్షం కురిసే సమయంలో చెట్ల కిందికి వెళ్ళొద్దని పిడుగులు పడే అవకాశం ఉంటుంది ఎత్తైన చెట్లు త్వరగా పిడుగులను ఆకర్షిస్తాయని సూచించారు అలాగే కరెంట్ స్తంభాలు, విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లనుతాకకండి మ్యాన్‌హోల్స్, డ్రైనేజీల వద్ద జాగ్రత్తగా నడవండి.ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల వద్దకు వెళ్లకండి. వరద ప్రవాహానికి పాములు తేలు విష పురుగులు కొట్టుకొని వచ్చి వాటి వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది ముఖ్యంగా పిల్లలు పెద్దలు వాగులు వంకలు పొంగే సమయంలో చేపల వేటకు వెళ్ళొద్దని వ్యవసాయ మరియు వన ప్రాంతాల్లో విషసర్పాలపై అప్రమత్తంగా ఉండండి పాత గోడలు, పురాతన ఇండ్లలో ఉంటే ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోండి అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అత్యవసర సమయంలో అధికారులను సంప్రదించండి అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలని వారికి విజ్ఞప్తి చేశారు మరియు వర్షాల వల్ల మంచినీరు కలుషితం అయ్యే అవకాశం ఉంటుంది ప్రతి ఒక్కరూ కాచి వడపోసిన నీరు త్రాగాలని లేకపోతే అంటు వ్యాధులు ప్రబల్లే అవకాశం ఉంటుంది ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు

## మునగ చెట్టు ప్రతీ భాగం ఔషధ గుణాలు కలిగి ఉంటుంది

**ప్రభుత్వ ఆసుపత్రి డీడీఓ కె.వి.సంఘమిత్ర**

**టీ మీడియా ,జులై 25 , ఆళ్ళపల్లి**
మునగ చెట్టు ప్రతీ భాగం ఔషధ గుణాలు కలిగి ఉంటుందని ఆళ్లపల్లి ప్రభుత్వ వైద్యశాల డీడీఓ సంఘమిత్ర స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి ఆదేశాల మేరకు ఆమె మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో 100 మునగ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘమిత్ర మాట్లాడుతూ.. మునగ చెట్టు ఆకులు, కాయలు, పువ్వులు, వేర్లు అదేవిధంగా నూనెలు ఔషధంగా పనిచేస్తాయని చెప్పారు. ముఖ్యంగా మునగ ఆకుల్లో పోషకాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి దోహదపడతాయని, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, జీర్ణక్రియకు సహాయపడుతుందని అన్నారు. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సైతం సహాయపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఈ రమాదేవి, సిబ్బంది నరేష్, సులోచన, ఆశా వర్కర్లు లక్ష్మీకాంత, సీతాదేవి, సునిత, తదితరులు పాల్గొన్నారు.





## ఏరియా వర్క్ షాప్‌లో సదుపాయాలు కల్పించాలి

**టీ మీడియా,జులై25,రామవరం :** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఏరియా వర్క్ షాప్‌లో శుక్రవారం డీజీఎం టి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో సేఫ్టీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వర్క్ షాప్‌లోని అన్ని సెక్షన్లు తిరిగి సేఫ్టీకి సంబంధించిన సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు పలు సమస్యలను సేఫ్టీ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. సేఫ్టీ బూట్లు క్లాత్ షఉస్ ఇవ్వడం వల్ల అవి చెమటకి చినిగిపోతున్నాయని, వాటి స్థానంలో లెదర్ షఉస్ ఇవ్వాలన్నారు. మ్యాన్వే ముందు షెడ్డు లేకపోవడం వల్ల వర్షం వచ్చినప్పుడు మస్టర్ చెప్పేటప్పుడు ఇబ్బంది అవుతున్నట్లు చెప్పారు. స్టేజీ సగంలో ఆగిపోయిందని, శాశ్వత క్యాంటీన్ ఏర్పాటు చేయాలని, వర్షం వచ్చిందంటే వర్క్ షాప్ లో నీళ్లు నిల్వ ఉంటున్నాయని, రోడ్డును సరిచేసి డ్రైనేజీలు నిర్మించాలని, అన్ని సెక్షన్ల వెనుక నీళ్లు స్టోరేజీ అవుతుండడంతో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

## దరఖాస్తుల అన్‌లైన్ వేగవంతం చేయాలి

**-అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**



**టీ మీడియా,జులై25, సింగరేణి (కారేపల్లి) :** సింగరేణి తహసీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి శుక్రవారం సందర్శించారు. భూభారతి రెవిన్యూ సదస్సులు సందర్భంగా వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించి సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలన్నారు. దరఖాస్తులు సక్రమంగా లేకుంటే దానికి సంబంధించి దరఖాస్తుదారునికి నోటీస్ ఇచ్చి పూర్తి సమాచారాన్ని తీసుకున్న తర్వాత చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి దరఖాస్తుపై నియమనిబంధనలు అనుగుణంగానే చర్యలు ఉంటాయన్నారు. భూభారతిలో కాలంలకు అనుగుణంగా రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిశీలన ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ అనంతుల రమేష్, డీటీ కృష్ణయ్య, ఆర్ఐ సామినేని నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాస తొలి రోజు వేడుకలు



**టీ మీడియా,జులై25,కోదాడ :**
శ్రావణమాసం తొలి రోజు సందర్భంగా కోదాడలోని స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం రామిశెట్టి కృష్ణవేణి, రావూరి భవాని ఆధ్వర్యంలో మహిళలు శ్రీ పోతులూరి గోవిందమాంబ, సరస్వతి దేవి, శివపార్వతులకు ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాలను దేవాలయ ప్రాంగణం నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు ఊరేగించారు. అనంతరం దేవాలయ ప్రాంగణానికి చేరుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. శ్రావణమాసం తొలిరోజు అమ్మవారికి పూజలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## వన మహొూత్సవానికి ఎమ్మెల్యే హాజరు

### కానీ అధికారులు ఎక్కడ?



**టీ మీడియా,జూలై 25, సింగరేణి (కారేపల్లి):** సింగరేణి మండలంలో నిర్వహించిన వన మహొూత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్వయంగా హాజరై మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంచేలా సందేశం ఇచ్చారు. కానీ%ా% ఈ కార్యక్రమంలో గైర్హాజరైన మండల స్పెషల్ ఆఫీసర్, ముఖ్యంగా అటవీ శాఖ అధికారుతో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారుల వ్యవహారంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజలకు మార్గనిర్దేశం చేయాల్సిన అధికారులు ప్రజా కార్యక్రమాల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం చూస్తే, వారు ప్రజాప్రతినిధుల సేవలో ఉన్నారా? లేక వేడుకల పట్ల ఉదాసీనతా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎమ్మెల్యే వంటి ప్రజాప్రతినిధి హాజరై బాధ్యతగా వ్యవహరిస్తుంటే, సర్వీసు చేస్తున్న అధికారులు మాత్రం కనపడకపోవడం సిగ్గుచేటు కాదా?వన మహొూత్సవం అనేది ఆచరణలో పచ్చదనానికి నాంది. అలాంటి కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయడం అనేది అధికారుల తీరును బయటపెడుతోంది. “పక్కదారి పట్టిన వ్యవస్థను చక్కదిద్దే బాధ్యత ప్రజాస్వామ్యంలో ఎవరిది?” అని నిపుణులు ప్రశ్నిస్తున్నారు.అధికార పీఠాల మీద కూర్చున్నవారు ప్రజల మేలు కోసం ముందుంటారా? లేక ఇలాంటి సమాజ హిత కార్యక్రమాలనూ చిన్నచూపుతో చూస్తారా? అనే సందేహాలు కలుగుతున్నాయి. ఉన్నతాధికారులు ఈ గైర్హాజరు అధికారులపై స్పష్టతతో స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# శభాష్ కానిస్టేబుల్ హనుమంతరావు

**టీ మీడియా,జులై25,చుంచుపల్లి :** అతను అందరిలా చూస్తూ వెళ్లిపోలేదు. తనవల్ల అయిన సాయం చేసి ఎవరూ ప్రమాదం భారిన పడి విగత జీవులుగా, క్షతగాత్రులుగా మారకుండా చేశాడు. జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రమాద ప్రాంతమని తెలిసేలా తనకు అందుబాటులో ఉన్న జెండా తోరణాలను సేకరించి గోతి చుట్టూ కట్టి మానవతను చాటాడు కానిస్టేబుల్ హనుమంతరావు. వివరాలు ఇలా ఉన్నాయి. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ పరిధిలో ప్రగతి వనం వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. అందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా గోతులను తవ్వారు. అయితే కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పనులు నిలిచిపోయాయి. గోతుల్లో నీరు చేరింది. అవి గోతుల్లా కాకుండా నీటితో నిండి రోడ్డుకు సమాంతరంగా మారడంతో రాత్రి వేళల్లో తెలియని వ్యక్తులు రోడ్డు అనుకుని ఆ గోతుల్లో పడే ప్రమాదం ఏర్పడింది. ప్రమాద తీవ్రత ఎక్కువ అయితే చనిపోయే అవకాశం ఉంది.ప్రమాద తీవ్రతను పసిగట్టిన కానిస్టేబుల్ హనుమంతరావు ఆ ప్రదేశం డేంజర్ అని తెలిపేలా వర్షంలో తడుస్తూ దగ్గరలో కిందపడి ఉన్న ఓ పార్టీకి చెందిన తోరణాన్ని స్నేహితులు మునవర్, ఈశ్వర్ సహాయంతో కర్రలతో చుట్టూ కట్టాడు. దీంతో వాహనదారులు అక్కడికి వచ్చే సరికి అప్రమత్తమై ప్రయాణించే వీలు ఏర్పడింది. గతంలో కూడా హనుమంతరావు రాత్రి డ్యూటీ ముగించుకుని రుద్రంపూర్‌లోని తన ఇంటికి వస్తున్న క్రమంలో హెడ్ ఆఫీస్ వద్ద ఓ ద్విచక్ర వాహనదారుడు కిందపడి గాయాలతో కొట్టుకుంటుంటే అందరూ చూస్తూ వెళ్లిపోయారే గానీ ఎవరూ స్పందించలేదు. అటుగా వెళ్తున్న హనుమంతరావు ఆ వ్యక్తిని వెంటనే ఆస్పత్రిలో చేర్చి ప్రాణాలు నిలిచేలా చేశాడు.



## మీ ఫోన్ నంబర్‌తో చట్ట వ్యతిరేక పనులు

**-కంటి వైద్యుడు డిజిటల్ అరెస్ట్**

**టీ మీడియా,జులై25,భద్రాచలం:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ప్రముఖ కంటి వైద్యుడు నారాయణ రావుపై డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు పాల్పడ్డారు. మీ మొబైల్ నంబర్‌తో చట్ట వ్యతిరేక పనులు జరుగుతున్నాయని, బెంగళూరు వచ్చి పోలీసుల ముందు హాజరుకావాలంటూ బెదించారు. మాజీ ఎమ్మెల్యే భూపతిరావు అల్లుడు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక బావ.. డాక్టర్ నారాయణరావు భద్రాచలంలో క్లినిక్ నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు క్లినిక్‌లో ఉన్న సమయంలో బెంగళూరు పోలీసుల పేరుతో ఆయనకు ఓ వీడియో కాల్ వచ్చింది.బెంగళూరులో మీపై 17 కేసులు నమోదయ్యాయి. మీ ఆధార్ కార్డు దుర్వినియోగమైంది. మీ పేరుతో ఉన్న మరో ఫోన్ నెంబరుతో చట్ట వ్యతిరేక పనులు జరిగాయి. డిజిటల్ అరెస్టు చేస్తున్నాం.. తలుపులు, కిటికీలు అన్నీ మూసేసి విచారణలో పాల్గొనాలి. బెంగళూరు వచ్చి పోలీసుల ఎదుట హాజరుకావాలి’ అని ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బ్లాక్ మెయిల్ చేశారు. గురువారం సాయంత్రం కూడా మరోసారి గంటసేపు డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన కొత్తగూడెం పోలీసులు ప్రత్యేక అధికారుల బృందంతో దర్యాప్తు చేస్తున్నది. కాగా, నారాయణరావు కుమారుడు కూడా న్యాయవాదిగా పనిచేస్తున్నారు.

## చిన్నారిపై లైంగిక దాడి..

తల్లిదండ్రుల ఫిర్యాదుతో కూసుమంచి పోలీసులు నిందితుడు రాములుపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. అనంతరం ఎంక్వైరీ రిపోర్ట్‌ను కోర్టులో దాఖలు చేశారు. వాదోపవాదాల అనంతరం నిందితుడు రాములుకు 20ఏళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. బాధిత కుటుంబానికి 5 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశించారు. నిందితుడికి శిక్షపడేలా వ్యవహరించిన పోలీసులను ఖమ్మం సీపీ సునీల్ దత్ అభినందించారు.

## రేషన్ కార్డుల ప్రొసీడింగ్స్

సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తుండగా అక్కడే ఉన్న సీపీఐ నాయకులు కలుగజేసుకుని గట్టిగా ఎందుకు మాట్లడుతున్నావు, కొంచెం మెల్లగా మాట్లాడాలని హెచ్చరించారు.స్పందించిన కాంగ్రెస్ నాయకులు మీరెవరు చెప్పడానికి అంటుండగానే సీపీఐ నాయకులు కాంగ్రెస్ నాయకులతో వాగ్వాదానికి దిగారు. దీంతో పోటాపోటీగా ఒకరిపై ఒకరు గట్టిగా అరుచుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వివరిస్తుంటే సీపీఐ నాయకులకేందుకు అభ్యంతరం అని కాంగ్రెస్ నాయకులు నిలదీశారు. దీంతో కొంచెంసేపు అక్కడ గందరగోళం నెలకొంది. ఈ ఘటనతో మరోసారి కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐ, కాంగ్రెస్ నాయకుల మధ్య విబేధాలు బహిర్గతమయ్యాయి.

**కష్టపడి గెలిపిస్తే గౌరవం లేదు**

సీపీఐ పార్టీకి చెందిన ఓ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి ‘బలుపులు బాగున్నాయి’ అని అన్నారని పార్టీ నాయకురాలు హైమవతి, రమాదేవి, విద్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఎంతో కష్టపడి కాంగ్రెస్ నాయకుల ఆదేశంతో కూనంనేని సాంబశివరావును గెలిపించామని, అయినప్పటికీ సరైన గౌరవం దక్కడం లేదని వాపోయారు. ఎన్నికలకు ముందు లక్షల రూపాయలు తీసుకుని పార్టీ మారి ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గెలిచాక మళ్లీ సీపీఐలోకి వెళ్లిన నాయకుల పెత్తనం నియోజకవర్గంలో ఎక్కువైపోయిందని ఆరోపించారు. సీపీఐ నాయకుడు వాడిన భాష, మాట్లాడిన తీరును మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఆమె తెలిపారు.

## దరఖాస్తుల అన్‌లైన్ వేగవంతం చేయాలి

**టీ మీడియా,జులై25, సింగరేణి (కారేపల్లి) :**
సింగరేణి తహసీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి శుక్రవారం సందర్శించారు. భూభారతి రెవిన్యూ సదస్సులు సందర్భంగా వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించి సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలన్నారు. దరఖాస్తులు సక్రమంగా లేకుంటే దానికి సంబంధించి దరఖాస్తుదారునికి నోటీస్ ఇచ్చి పూర్తి సమాచారాన్ని తీసుకున్న తర్వాత చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి దరఖాస్తుపై నియమనిబంధనలు అనుగుణంగానే చర్యలు ఉంటాయన్నారు. భూభారతిలో కాలంలకు అనుగుణంగా రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిశీలన ఉంటుందన్నారు.



## మహిళల ఉచిత బస్సు రద్దు చేయాలి

**-ఆటో డ్రైవర్లు ర్యాలీ**

**టి మీడియా, జులై 25, పినపాక ప్రతినిధి:**
మహిళలకు ప్రవేశపెట్టినఉచిత బస్సు ప్రయాణాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, శుక్రవారం పినపాక నియోజకవర్గ స్థాయి ఆటో డ్రైవర్లు మణుగూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలకు ఆర్టీసీ కల్పిస్తున్న ఉచిత ప్రయాణాల వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగమ్యగోచరంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోల ఫైనాన్స్ లు చెల్లించడం భారంగా మారిందని, ఇప్పటికే వందలాది ఆటోలను ఫైనాన్స్ సంస్థలు తీసుకెళ్ళాయని, మహిళలకు ఉచిత ప్రయాణాలు కొనసాగితే ఆటోవాలా జీవితాలు ప్రశ్నార్థం కానున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆటో వాలాను ఆదుకోవాలని కోరారు.

## నర్సరీ ట్రైనింగ్ సెంటర్‌ను అభివృద్ధి చేయాలి

**-కలెక్టర్ జితేశ్ వి పాటిల్**



**టీ మీడియా,జులై25,చుంచుపల్లి :**
చుంచుపల్లి మండలంలోని ప్రశాంతి నగర్ గ్రామ పంచాయతీ గరిమెళ్లపాడు, ఐటీడీఏ హెచ్ఎంటీసీ (హార్టికల్చర్ నర్సరీ ట్రైనింగ్ సెంటర్) ను కలెక్టర్ జితేశ్ వి పాటిల్ శుక్రవారం పరిశీలించారు. హెచ్ఎంటీసీకి సంబంధించిన భవనం అలాగే ఉపాధి హామీలో చేపట్టిన నర్సరీలు, ఐటీడీఏ తోటలు చూసి తగు సూచనలు చేశారు. హెచ్ఎంటీసీ ఐటీడీఏ ఆధ్వర్యంలో ట్రైబల్స్ సొసైటీ ఫార్మ్ చేసి ట్రైబల్ సంక్షేమం, ఐటీడీఏకి రెవెన్యూ వచ్చే పద్ధతులను చేపట్టి హెచ్ఎంటీసీ గరిమెళ్లపాడుని అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, సి.హెచ్.ఓ, కంటి, దంత పరీక్షలు చేయు గది, ఎన్.సి.డి. క్లీనిక్, మహిళ, పురుషుల ప్రత్యేక ఇన్ పేషంట్ వార్డ్ లను పరిశీలించారు. అసుపత్రిలో పేషంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజుకు ఎన్ని చేపడుతున్నవి, కేంద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలను స్వయంగా కంప్యూటర్ లో పరిశీలించారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవసర పరీక్షలు కేంద్రంలోనే చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. జర్వం, ఏదైనా లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుకుండా, వాటిని తగ్గించేందుకు ఆశాలు, వైద్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు.కలెక్టర్ తనిఖీల సందర్భంగా నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.